## బ్రాహ్మణుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి



బ్రాహ్మణుల ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న విప్ గాంధీ

మియాపూర్ , నవంబరు 25 : బ్రాహ్మణుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ నేతృత్వంలోని తమ ప్రభుత్వం ఎంతో కృషి చేసిందని విప్ అరెకపూడి గాంధీ అన్నారు. నిరుపేద బ్రాహ్మణ విద్యార్థుల ఉన్నత విద్య కోసం వివేకానంద విద్యా పథకం ద్వారా ఆర్థిక చేయూతను అందించి ఆదుకున్నాదన్నారు. శ్రీ వేద వ్యాస సేవా సంస్థ భాగ్యనగర్ ఆధ్వర్యంలో సంస్థ వ్యవస్థాపకుడు కలగ రాఘవ నేతృత్వంలో బ్రాహ్మణుల కార్తీక వన సమారాధన కార్యక్రమాన్ని మియాపూర్‌లోని నరేన్ గార్డెన్స్‌లో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా అభిషేకాలు, సామూహిక సత్య నారాయణ వ్రతాలు, గౌరీ నోము కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ సురభి వాణీదేవి, ప్రణీత్ సంస్థల అధినేత కామరాజు నరేంద్ర, మాజీ కార్పొరేటర్ కాండూరి నరేంద్రాచార్య, ఆనంద్ సూర్య సహా పలువురు ప్రముఖులతో కలిసి విప్ గాంధీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ ప్రభుత్వ హయాంలో ధూప దీప నైవేద్యం పథకం ద్వారా ఎన్నో దేవాలయాలకు పునరుజ్జీవం లభించిందన్నారు. నియోజకవర్గంలో బ్రాహ్మణ కుటుంబాలకు తాను అన్ని విధాలా అండదండగా నిలుస్తానని విప్ గాంధీ స్పష్టం చేశారు. కార్యక్రమంలో మూర్తి, సోమయాజులు, శివ, సురేశ్ జోషి , వేద వ్యాస సేవా సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు

## అలరించిన నృత్య ప్రదర్శనలు



మాదాపూర్‌లోని శిల్పారామంలో కొనసాగుతున్న సిద్ధేంద్ర యోగి ఆరాధనోత్సవాలలో భాగంగా శనివారం పలువురు కళాకారుల నృత్య ప్రదర్శనలు సందర్శకులను ఎంతగానో అలరించాయి. కూచిపూడి నృత్య గురువులు డాక్టర్ శ్రీనివాస వరప్రసాద్ శిష్య బృందం ప్రదర్శించిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. –కొండాపూర్, నవంబర్ 25

# మరోసారి ఆశీర్వదించండి

- ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి గాంధీకి
- మద్దతు ప్రకటించిన మాతృశ్రీనగర్ కాలనీ వాసులు

మాదాపూర్, నవంబర్ 25: ఆశీర్వదించండి .. మరింత అభివృద్ధి చేసి చూపుతానని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అరెకపూడి గాంధీ అన్నారు. మాదాపూర్ డివిజన్ పరిధిలోని మాతృశ్రీనగర్ కాలనీలో శనివారం ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశానికి పలు కాలనీలకు చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ... సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ సహకారంతో అభివృద్ధి, సంక్షేమం అనే నినాదంతో రూ. 9 వేల కోట్ల వ్యయంతో శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేశామన్నారు.శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని ఐటీ రంగం, అతిపెద్ద భవనాలు, అత్యధిక ప్రజానీకం నివసిస్తున్న ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యలు తీవ్రమైన పరిస్థితుల్లో ఎస్ఆర్‌డీపీ ప్రాజెక్ట్ ద్వారా సాఫీగా ప్రయాణాలు సాగే విధంగా ముందుకు తీసుకెళ్తానన్నారు.

**భారీ మెజార్టీతో గెలిపించుకుంటాం...**

రాబోయే ఎన్నికల్లో తమ మద్దతు శేరిలింగంపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అరెకపూడి గాంధీకేనని మాదాపూర్‌లోని పలు కాలనీలకు చెందిన పార్టీ నాయకులు అన్నారు. గాంధీని అత్యధిక మెజార్టీతో గెలిపించి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కానుకగా అందిస్తామన్నారు. కార్యక్రమంలో మాదాపూర్ డివిజన్‌కు చెందిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అరెకపూడి గాంధీ

**అభివృద్ధే ప్రధాన ఎజెండా..**

శేరిలింగంపల్లి, నవంబర్ 25: అభివృద్ధే ప్రధాన ఎజెండాగా శేరిలింగంపల్లిని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కష్టపడి పని చేస్తున్నానని ప్రభుత్వవిప్ అరెకపూడి గాంధీ అన్నారు. శనివారం గచ్చిబౌలి డివిజన్ గౌలిదొడ్డి గ్రామంలోని మైహోం విహంగా గెటెట్ కమ్యూనిటీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గంలో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేయడం జరిగిందని అన్నారు. అభివృద్ధి, సంక్షేమంలో రాజీలేకుండా అనేక సంక్షేమ పథకాలు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబాతో పాటు మైహోం విహంగా గెటెడ్ కమ్యూనిటీ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.



ఆత్మీయ సమావేశానికి హాజరైన కాలనీ వాసులు



మైహోం విహంగా గేటెడ్ కమ్యూనిటీ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గాంధీ

# గాంధీ గెలుపుతోనే మరింత అభివృద్ధి

- ఇంటింటికీ ప్రచారంలో బీఆర్ఎస్ నేతలు

మియాపూర్ , నవంబరు 25 : శేరిలింగంపల్లి నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి అరెకపూడి గాంధీ హ్యాట్రిక్ విజయంతోనే నియోజకవర్గం మరింత అభివృద్ధికి నోచుకుంటుందని మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ పేర్కొన్నారు. ప్రజలంతా అండగా నిలిచి మరోసారి అసెంబ్లీకి పంపాలని కోరారు. మియాపూర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారంతో పాటు , కాలనీ సంఘాలతో ఆత్మీయ సమావేశాలను కార్పొరేటర్ శ్రీకాంత్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి నిరంతరం నియోజకవర్గ సమగ్రాభివృద్ధే లక్ష్యంగా గాంధీ పని చేశారన్నారు. మరిన్ని మౌలిక వసతులు, సమగ్రాభివృద్ధి కోసం గాంధీని అధిక మెజార్టీతో గెలిపించుకోవాలని శ్రీకాంత్ కోరారు. గాంధీకి మద్దతుగా ఆల్విన్ కాలనీ డివిజన్‌లో కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్ గౌడ్, హైదర్‌నగర్ డివిజన్‌లో కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్‌రావు ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు విస్తృతంగా ఇంటింటి ప్రచారం చేశారు. వివేకానందనగర్ డివిజన్‌లో మాజీ కార్పొరేటర్ రంగారావు ఆధ్వర్యంలో ఆర్‌పీ కాలనీకి చెందిన బిజేపీ, కాంగ్రెస్‌కు చెందిన పలువురు పార్టీ నేతలు సంజీవరెడ్డి , గొట్టిముక్కల భాస్కర్‌రావుల సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఆయా డివిజన్‌ల పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



మియాపూర్ డివిజన్‌లో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్



చందానగర్‌లో ఇంటింటి ప్రచారంలో కార్పొరేటర్ మంజులరెడ్డి

**బీఆర్ఎస్‌దే విజయం...**

కొండాపూర్, నవంబర్ 25 : ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పాటు పడే బీఆర్ఎస్ పార్టీని గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని చందానగర్ డివిజన్ కార్పొరేటర్ మంజుల రఘునాథరెడ్డి అన్నారు. శేరిలింగంపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి అరెకపూడి గాంధీకి మద్దతుగా శనివారం డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పాటుపడుతున్న బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ముచ్చటగా మూడోసారి గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. వారంటీలు గ్యారంటీలతో వచ్చే వారిని తెలంగాణ ప్రజలు నమ్మరని, దేశంలో ఏ రాష్ట్రంలో లేని సంక్షేమ పథకాలు తెలంగాణలో అందుతున్న విషయం గుర్తు చేశారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీల పాలిత రాష్ట్రాల్లో ప్రజలు ఎన్నో కష్టాలు ఎదుర్కుంటున్నారని, అక్కడి సమస్యలను వదిలి ఇక్కడకొచ్చి కల్లబొల్లి మాటలు చెబుతున్నారన్నారు.



ఆల్విన్ కాలనీ డివిజన్‌లో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ వెంకటేశ్ గౌడ్



హైదర్‌నగర్ డివిజన్‌లో ప్రచారంలో పాల్గొన్న కార్పొరేటర్ శ్రీనివాస్‌రావు



వివేకానందనగర్ డివిజన్‌లో పార్టీలో చేరిన వారితో మాజీ కార్పొరేటర్ రంగారావు